77109

# వెలుగు

**పాలకూర సీతాలత**

**ుబ్బిగాడికి ఒక పెద్ద సమస్య వచ్చిపడింది. దాని గురించి (వంగా ఆలోచిస్తున్నాడు. కానీ పరిష్కారం ఏదీ ొరకలేదు. అందువల్ల కొద్దిగా నిరాశ పడిపోయాడు. ఏ ని చేస్తున్నా పరిష్కారం కోసం ఆలోచిస్తూనే వున్నాడు.**

ంతవరకూ ప్రశాంతంగా వున్న వాతావరణంలో ారిగా మార్పువచ్చింది.

ాకాశం మేఘావృతమైంది.

న్నగా వీస్తున్న గాలి ఉధృతమైంది. చినుకులు ంభం అయ్యాయి.

చిటపట చినుకులు కాస్తా కుండపోతగా మారింది. ముద్రంలో ఎక్కడో వాయుగుండం ఏర్పడింది. అది ంతగా బలపడి కోస్తా ఆంధ్రా ప్రాంతాలకు తుఫానుగా ంది. రేడియోలో ప్రత్యేక వాతావరణ సూచన రు. చేపలు పట్టేవారు సముద్రంలోకి పోరాదని ంచారు. పల్లపు ప్రాంతాల వారిని ఖాళీ ్యమన్నారు. విపరీతమైన గాలి... చెట్లు ోతున్నాయి. నది పొంగి ఊళ్ళోకి రాసాగింది.

పల్లపు ప్రాంతంలోవున్న పూరిపాకల్లోని జనాలు ఎంత దృష్టవంతులు!

భయాందోళనలు... బీభత్సం... ఉరకలు... ుఖలు... ప్రాణాలు రక్షించుకోవాలని తాపత్రయం.

గుడిసెలో పడుకుని నిద్రపోతున్న రాజాకి మెళకువ వ ది. ఆకాశంలోని ఉరుములు అతని గుండెల్లో ాన్ని సృష్టిస్తూ నిద్రకు దూరం చేసినా పగలంతా చేసిన అలసట నిద్రరూపంలో కళ్ళమీదకు వచ్చి గంట కూడా కాలేదు.

గుడిసెమీద వున్న తాటి ఆకులు ఒక వాలుగు గాలికి రిపోవడంతో వర్షం తిన్నగా వచ్చి ఆ నిద్రకు భంగం ంచాయి.

ఉలిక్కిపడి లేచాడు. గుమ్మం దాకా వచ్చాడు. టిముందు రోడ్డుమీదవున్న నీరు పాకలోకి ప్రవేశిస్తోంది. దపోతున్న అతని చెల్లెలు సీత దగ్గరకు వచ్చాడు. ఆమెను ్తిలేపాడు. గబగబా ఆమె ప్రశ్నలకు జవాబు చెప్పకుండా ుగుతాంటి నడకతో పాక బయటకు వచ్చాడు.

పల్లపు ప్రాంతాలు ఆ రకంగా జలమయం కావడం ్పుడూ చూడలేదు వాడు.

కొంచెం దూరంలో ఎత్తుగావున్న చెట్టు కన్పించింది.

అప్పటికే వాడి కాళ్ళు మోకాళ్ళదాకా నీళ్ళలో మునిగివున్నాయి. ఆలస్యం చేస్తే లాభం వుండదని తోచింది.

సీత చెయ్యి మరింత గట్టిగా పట్టుకుని ఆ నీళ్ళలో నెమ్మదిగా నడుస్తూ ఆ చెట్టు దగ్గరకు వచ్చాడు. చెల్లెల్ని భుజం మీద ఎక్కించుకుని ఆ చెట్టు ఎక్కించాడు. తర్వాత తనూ చెట్టు ఎక్కడానికి ప్రయత్నించాడు. పట్టు తప్పుతూ వుండటంతో కాస్త కష్టం అన్పించింది. అయినా పట్టువిడవని విక్రమార్కుడిలా ప్రయత్నించి మొత్తానికి చెట్టు ఎక్కాడు.

కొమ్మమీద కూర్చుని గుడిసెవంక చూశాడు.

అప్పుడే వాడికి తల్లి, తండ్రి గుర్తు వచ్చారు.

వాళ్ళు ఇంకా నిద్రపోతూనే వున్నారా... గుడిసెలో ఏం చేస్తున్నారు. తను కోసం వెతుకుతూ వుండిపోయారా?

తను మళ్ళీ చెట్టు దిగి గుడిసెలోకి వెళ్ళి వాళ్ళను కూడా తీసుకురావాలని నిర్ణయించుకున్నాడు.

ఆకాశంలో మసక వెలుతురు. బహుశా తెల్లవారుతోంది కాబోలు.

"సీతా... ఇక్కడే వుండు... నేను వెళ్ళి అమ్మను, అయ్యను తీసుకువస్తాను" అన్నాడు.

"అన్నా... వద్దు. నన్ను విడిచివెళ్ళకు... నాకు భయం..." అంది బేలగా సీత.

చెల్లెలు భుజం మీద అనురాగంగా చెయ్యివేశాడు.

సరిగ్గా అదే సమయానికి గుడిసె బయటకు వచ్చిన తల్లి, తండ్రి కన్పించారు.

రాజాలో సంతోషం వెల్లువికింది.

తల్లి గుండెలు బాదుకుంటూ ఏడ్వటం కన్పించింది. బహుశా ఆమె తామిద్దరి గురించి కంగారుపడుతోంది కాబోలు.

గట్టిగా అరిచాడు.

"అమ్మా... మేం... ఈ చెట్టుమీద వున్నాం కంగారుపడకండి. మీరు జాగ్రత్త"

"సీత ఏదిరా?" తల్లి ప్రశ్నించింది.

"నాతో వుంది. మీరు కూడా ఏదో చెట్టు ఎక్కండి. నీళ్ళు బాగా వచ్చేస్తున్నాయి" మళ్ళీ అన్నాడు రాజా.

"సరే. మీ కోసం మేం కంగారుపడుతున్నాం. మంచిపనే చేశారు" అన్నాడు అతని తండ్రి రంగన్న. ఆ తర్వాత భార్యతో మరోకవైపు వెళ్ళిపోయాడు.

గాలి బాగా వీస్తోంది. చెట్టుకొమ్మలు ఊగిపోతున్నాయి. వర్షం తగ్గింది కనుక సూదుల్లా పొడిచే చినుకుల బాధ తప్పింది. చెట్టుకొమ్మను మాత్రం గట్టిగా పట్టుకోవల్సిన అవసరం కలుగుతోంది.

"సీతా... గట్టిగా పట్టుకో. పట్టుతప్పి జారిపోతే కష్టం. కింద నీటి ప్రవాహం చాలా ఉధృతంగా ఉంది" అంటూ చెల్లెల్ని హెచ్చరించాడు.

సీతకు చాలా భయంగా వుంది. చలిగాలికి తట్టుకోలేకపోతోంది. సన్నగా వణుకుతోంది. గట్టిగా చెట్టు కొమ్మ పట్టుకుంది.

పూర్తిగా తెల్లవారింది.

వరదనీటి ఉధృతం రానురాను ఎక్కువ అవుతోంది తప్ప తగ్గుముఖం పట్టే సూచనలు కనపడటంలేదు. వర్షం తగ్గినా ఈ నీరంతా ఎక్కడ నుంచి వస్తోందో అర్థంకాలేదు వాడికి.

తమ గుడిసెవైపు చూసిన రాజా గుండెలు గతుక్కుమన్నాయి.

గుడిసె దాదాపు మునిగిపోయింది.

అంటే... అంటే నీటిమట్టం బాగా పెరిగిపోయిందన్నమాట!

కంగారుగా తను కూర్చున్న చెట్టు మొదలు వంక చూశాడు. ఒళ్ళు జలదరించింది. చెట్టు చాలా భాగం మునిగిపోయింది. నీటిమట్టానికి దాదాపు అయిదు అడుగుల ఎత్తులో వున్నాడు తను.. అంతే.

సీతవంక చూశాడు. ఆమె కళ్ళు మూసుకుని కొమ్మను గట్టిగా పట్టుకుని కూర్చుంది.

"సీతా... భయపడుతున్నావా... ఫర్వాలేదు. నీళ్ళు తగ్గిపోతాయి" అన్నాడు.

ఆ చెట్టుమీద వున్న ఆ ఇద్దరిలో వాడే పెద్ద. అందుకే ఆ రకంగా మాట్లాడేడు కానీ వాడికి కూడా చాలా భయంగా వుంది. చెల్లాయికి ధయిర్యం చెప్పాలని తోచి అలా అన్నాడు.

"అన్నా... ఆకలి వేస్తోంది" అంది సీత.

నిజమే. వాడికి కూడా ఆకలి వేస్తోంది. చెల్లెలు చెప్పిన తర్వాత ఆ విషయం గుర్తు వచ్చింది వాడికి.

"కాస్త ఓర్చుకో. తినడానికి ఏం దొరుకుతుంది ఇప్పుడు?" అన్నాడు.

అంతకంటే వాడు మాత్రం ఏం చెయ్యగలడు?

తాము కూర్చున్న చెట్టు ఏం చెట్టా అని చూశాడు.

వేపచెట్టు. అద్బే. ఆ పళ్ళు తినడానికి పనికిరావు.

ఇద్దరూ అలాగే ఆ చెట్టుకొమ్మలమీద వాలిపోయి కళ్ళు మూసుకున్నారు.

ఒకపక్క ఆకలి... మరోపక్క నిద్రలేమి.

చిన్నగా కునుకుపట్టింది.

అరగంట తర్వాత గట్టిగా కేక విన్పించటంతో ఉలిక్కిపడ్డాడు రాజా.

సీత క్రిందకు జారిపోయింది. నీళ్ళలో మునిగిపోవడానికి సిద్ధంగా వుంది. ఒక చేత్తో చెట్టుకొమ్మ మాత్రం

పట్టుకుంది.

"అన్నా... చచ్చిపోతున్నాను" గట్టిగా అరిచింది.

రాజు శరీరం రోమాంచితం అయ్యింది. వాడికి చెల్లెలు అంటే ఎక్కడలేని ప్రేమానురాగాలూ వున్నాయి. వెంటనే క్రింది కొమ్మలమీదకు చేరాడు. ఒక చెయ్యి ముందుకు చాపి చెల్లెలు సీత చెయ్యి గట్టిగా పట్టుకుని బలం అంతా ఉపయోగిస్తూ ఆమెను తనవైపుకు లాక్కుందుకు ప్రయత్నించాడు. రెండోచేత్తో చెట్టుకొమ్మ పట్టుకున్నందువల్ల సీతను రక్షించడానికి ఒకే చెయ్యి ఉపయోగించవల్సి వస్తోంది. వ్యతిరేకదిశలో ప్రవహిస్తున్న నీరు సీతను దూరంగా లాక్కుపోవడానికి ప్రయత్నిస్తోంది.

పళ్ళు బిగపట్టి... బలం అంతా ఉపయోగించి... సర్వశక్తులూ ధారబోస్తూ.

సీతను తనవైపుకు లాక్కుందుకు ప్రయత్నిస్తున్నాడు రాజు.

సీత నీళ్ళలో దాదాపు తడిసిపోయింది. ఆయాసంతో రొప్పుతోంది. కాళ్ళు కొట్టుకుంటోంది.

"అన్న...య్యా... నన్ను ... నన్ను... బతికించు' అంది బరువుగా.

"భయపడకు చెల్లీ... నేను... వున్నాను కదా." అన్నాడురాజు ఆమె చేతిని గట్టిగా పట్టుకుని.

నీటి బలం ఎక్కువైంది. రాజు తాలూకు చేతి పట్టును ఆ బలం సడలిస్తోంది.

నెమ్మదిగా ... అతి నెమ్మదిగా ... పట్టు సడలిపోతోంది.

సీత చెయ్యి రాజు చేతిలోంచి జారిపోయింది.

అంతే ... వేగంగా ... అతివేగంగా ... ఆమె నీటిలో కొట్టుకు పోయింది.

అది చూసిన రాజు కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అదురుతున్న పెదవుల్ని పంటితో నొక్కిపట్టాడు.

"సీతా" అంటూ దిక్కులు అదిరేలా అరిచేడు.

వాడికి ఈతరాదు. వచ్చివుంటే చెల్లెలికోసం ఆ నీళ్ళలో దూకి ఆమెను రక్షించి వుండేవాడు. ఈతరాకుండా నీళ్ళలో దిగితే చెల్లెల్ని రక్షించుకోలేదు సరికదా తనూ చచ్చిపోవాలి.

అందుకే ఏమీ చెయ్యలేక చేతులు ముడుచుకొని కొమ్మమీద కూర్చుండిపోయాడు.

ప్రాణం కంటే ఎక్కువగా సీతను అభిమానించే వాడి కళ్ళముందే సీత ఆ రకంగా బలి కావడంతో ఉన్మాదిలా



ారయ్యాడు. రెండుచేతుల్ని చెట్టుకొమ్మకు వేసి ుకుంటూ గట్టిగా ఏడ్చాడు.

వాడికళ్ళలోంచి కారుతున్నవి నీళ్ళు కాదు... రుధిరం! సీత కన్పిస్తున్నంత మేరా రెప్పపాటు కూడా ివిపోయిన వాడిలా చూస్తూ వుండిపోయేడు.

ఆ తర్వాత తలవంచుకుని కుళ్ళికుళ్ళి ఏడ్చాడు.

ఆ పసివాడు అంతకంటే ఏం సాహసం చెయ్యగలడు ్క?

వాడి వయసు పది... సీత ఆరేళ్ళది.

* * *

సుబ్బిగాడికి ఒక పెద్ద సమస్యవచ్చి పడింది. దాని ంచి తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. కానీ పరిష్కారం ఏదీ రకలేదు. అందువల్ల కొద్దిగా నిరాశపడిపోయాడు. ఆ ంగా నిరాశ పడినందువల్ల ఏమీ ప్రయోజనం ందదనీ, ఏదో రకంగా ఆ సమస్యను ష్కరించుకోవాలనీ తెలిసినవాడు కనుక పేరుకుపోయిన నిరాశను కొద్దికొద్దిగా దూరం చేసుకుందుకు ంయుత్నిస్తున్నాడు. ఏ పని చేస్తున్నా పరిష్కారం కోసం లోచిస్తూనే వున్నాడు.

ఒకరకంగా ఆలోచిస్తే అదేమంత పెద్ద సమస్యకాదు. జం చెప్పాలంటే చాలామంది సాధారణ వ్యక్తులు కూడా లాంటి సమస్యను ఎదుర్కొ్కరు.

'నీ జీతం రెండువేలే అయితే ఆరులక్షల ఖరీదు చేసే ల్లు ఎలా కట్టగలిగేవు'అంటూ అవినీతి నిరోధక శాఖవారు క లంచగొండి అధికారిని ప్రశ్నిస్తే ఏం జవాబు చెప్పాలా న్న సమస్య ఆ లంచగొండి అధికారి ఎదుర్కొంటాడు. ుబ్బిగాడి సమస్య అది కాదు.

'నన్ను ప్రేమించానంటూ కల్లబొల్లి కబుర్లు చెప్పి ాలోతేని ఆశల్ని రేకెత్తించి నా శీలాన్ని హరించావు. ప్పుడు నేను నెల తప్పాను. ఏం చెయ్యమంటావు?' ంటూ ఒక అమాయకురాలు మోసకారి అబ్బాయిని ప్రశ్నించినపుడు ఆ కుర్రాడు నీళ్ళు నములుతూ ఆ ుమస్య గురించి ఎలా తప్పించుకోవాలా అని ఆలోచిస్తాడు. ుబ్బిగాడి సమస్య అదీ కాదు.

'ఎందులోనైనా కల్తీ చెయ్యవచ్చుగానీ ప్రాణాలు ంలబెట్టే మందులతో ఆ వ్యవహారం పనికి రాదంటే నా మాట వినలేదు. ఈ వ్యవహారం బయటపడి మన ప్రాణాలమీదకు వచ్చింది. ఏం చేద్దాం మరి?' అని ఒక పార్టనర్ మరొక పార్టనర్‌ని అడిగినపుడు ఆ మందుల కంపెనీ పార్టనర్ తలపట్టుకుని కూర్చుని ఆ సమస్య నుంచి ఎలా బయటపడాలా అనుకుంటాడు.

సుబ్బిగాడి సమస్య అలాంటిదీ కాదు.

వాడి సమస్య... పాతికరూపాయలు.

ఆ పాతిక రూపాయలు ఎలా సంపాదించాలా అన్నదే వాడి సమస్య.

అవును. వెట్టిచాకిరీ రద్దు చెయ్యబడిన ఈ దేశంలో నెలకు యాభై రూపాయల జీతంతో పనిచేసే గొడ్డు ఈ సుబ్బిగాడు. చీకటి వుండగానే లేచి 'పెద్దదొర' ఇల్లు చేరి ఆ పశువుల పాకలోపడి రెక్కలు ముక్కలు చేసుకుని మళ్ళీ చీకటి పడిన తర్వాతే ఇల్లు చేరే ఇరవై సంవత్సరాల యువకుడు ఈ సుబ్బిగాడు.

ఇస్తున్న జీతానికి రెట్టింపు పని చేయించుకునే పెద్దదొర.

వాడు కూడా ఒక మనిషిఅనీ, వాడికీ రక్తమాంసాలు వున్నాయనీ, విశ్రాంతి అన్నది వాడికి కూడా అవసరమే అనీ గుర్తించని దొరసాని.

కొడుక్కి వచ్చే జీతం తనే స్వయంగా పెద్దదొర నుంచి అందుకుని, కొడుకుకి ఏమైనా అవసరాలు వున్నాయా అన్న ఆలోచన లేకుండా ఆ డబ్బుని పూర్తిగా తాగుడుకే వాడుకునే అతని తండ్రి రంగన్న.

కొడుకు మీద అపారమైన ప్రేమానురాగాలు వున్నా అటు భర్తకు చెప్పలేకా, ఇటు కొడుకు కట్టుకున్న చింకి బట్టలు చూడలేకా మధ్యన నలిగిపోతున్న అతని తల్లి కాంతమ్మ.

ఇదీ... సుబ్బిగాడి చుట్టూవున్న మనుషుల చరిత్ర.

పాతిక రూపాయల అవసరం పడిన తర్వాత నుంచీ వాడి మనసులో శాంతి నశించింది. ఆ డబ్బు ఎవరు ఇస్తారు? ఈ అవసరం ఎలా తీరుతుంది?

చీకటిపడిన తర్వాత పాలు పితికి గిన్నె అమ్మగారి చేతికి ఇయ్యడానికి వెళ్ళిన సుబ్బిగాడికి గదిలో కూర్చుని పాఠం చదువుకుంటున్న పెద్దదొరగారి చిన్న కొడుకు కన్పించాడు.

'మనిషి గొప్పవాడు కావాలంటే తను అనుకున్నది సాధించాలి. అలా సాధించడం కోసం ప్రయత్నాలు చెయ్యాలి. ఎటువంటి ప్రయత్నాలూ చెయ్యకుండా చేతులు ముడుచుకుని కూర్చుని అనుకున్న పని జరగటంలేదని బాధపడేవాడు మూర్ఖుడు...'' అంటూ ఏదో పుస్తకం చూసి చదువుతున్న చిన్న అబ్బాయి మాటలు విన్నాడు సుబ్బిగాడు. తను మూర్ఖుడు కారాదు. ప్రయత్నాలు చెయ్యాలి... ఏ రకంగానైనా పాతిక రూపాయలు సంపాదించాలి.

''ఒరేయ్... సాయంత్రం పనిమనిషి రాలేదు. హాల్లో చెత్త అంతా పేరుకుని వుంది. ఒకసారి వెళ్ళి తుడు...'' అంది దొరసాని. ఆవిడపేరు మహాలక్ష్మి. సుబ్బిగాడు ఆమెను 'దొరసాని' అంటాడు.

చెప్పిన పని అంతా తలవంచి చెయ్యడమేకాని తనకు ఆలస్యం అయిపోతోందని చెప్పలేని మనస్తత్వంగల సుబ్బిగాడు వినయంగా తలఊపి చీపురు తీసుకుని హాల్లోకి వచ్చాడు.

పెద్దదొర ఎవరో పెద్దమనుషులతో కూర్చుని కబుర్లు చెప్తున్నాడు. హాలు తుడిచి లోపలకు వెళ్ళబోతుంటే—

''ఒరేయ్... ఇలారా...'' అన్నాడు దొర.

చీపురు లోపలపెట్టి వచ్చాడు వాడు.

''చెప్పండి... ఏం తెప్పించను? విస్కీయా... రమ్మా...?'' అడిగేడు దొర వచ్చిన పెద్దమనుషులతో.

రెండు నిముషాల తర్వాత నిర్ణయం జరిగింది.

ఒక కాగితం తీసుకుని ఏదో రాశాడు దొర. ఆ తర్వాత పర్సులోంచి ఫెళఫెళలాడుతున్న వంద రూపాయల కాగితాలు రెండుతీసి సుబ్బిగాడికిచ్చి—

''ఈ చీటీలో సామాన్లు పట్రా...'' అన్నాడు దొర.

అర్థం అయినట్లు తల ఊపేడు. వాడికి ఇది మామూలే... ఇలా తరచు దొర కోసం 'వెంకటేశ్వర వైన్స్' దుకాణం నుంచి సీసాలు తీసుకువస్తూ వుంటాడు.

డబ్బు చూడగానే వాడికి ఆ అవసరం గుర్తు వచ్చింది.

''దొరా... నాకు... నాకు... పాతిక రూపాయలు కావాలి'' అన్నాడు.

గట్టిగా నవ్వాడు దొర.

''ఎంతరా... పాతిక పైసలా...'' అన్నాడు వేళాకోళంగా దొర.

హాల్లోని పెద్దమనుషులంతా వేళాకోళంగా నవ్వేరు.

తలవంచుకున్నాడు వాడు. గుండెల్లోంచి బాధ తన్నుకు వచ్చింది. సంఘంలో పరువు ప్రతిష్టలతోపాటు ఉన్నత స్థానాలలో వున్న ఆ పెద్దమనుషులు అందరూ కల్సి ఒక



పిడుగు

హోం వర్క్ చేసుకురాని కుర్రాడితో మాస్టర్ ఇలా అన్నాడు.


''ఇప్పుడే ఇలా అయితే రేపేం చేస్తావురా?''

''మీరు చాలా అసభ్యంగా మాట్లాడుతున్నారు సార్'' చెప్పాడు కుర్రాడు.

—మన్నవ సుధాకర్ (విజయవాడ)

కాపీ

Ravi Shankar





## మర్యాద

"నీ అప్పు తీర్చనంటే తీర్చను.
నీ దిక్కున్న చోట చెప్పుకో ఫో"
కోపంగా చెప్పాడు మ్రుబావ్‌తో.
"తీర్చకపోతే తీర్చకపోయావు.
ఇంత అమర్యాదగా
మాట్లాడ్తావా?"
హూంకరించాడు.
"క్షమించండి. మీ రుణమును
తీర్చలేనని తెలుపుటకు
విచారిస్తున్నా" మర్యాదగా
చెప్పాడు.

—పి. పర్వతశేఖర్ (మర్కాపూర్)

బీద యువకుని హృదయాన్ని దెబ్బతియ్యడం ఘోరాతిఘోరమైన చర్య. అవమానంతో వాడి ముఖం కమిలిపోయింది.

"పాతికపైసలు కాదు దొరా... పాతిక రూపాయలు కావాలి..." అన్నాడు మళ్ళీ.

సుబ్బిగాడు ఇలా మళ్లీ తిరిగి జవాబు చెప్తాడని అనుకోలేదు దొర. అందుకే కాస్త ఆశ్చర్యంగా వాడి ముఖంలోకి చూశాడు.

"వెళ్ళు... ముందు నేను చెప్పిన పని చెయ్యి" అన్నాడు దొర.

ఆ రకంగా జవాబు చెప్పడంతో సుబ్బిగాడిలో ఆశలు రేగాయి.

"పని పూర్తి అయ్యాకా... ఇస్తారా..." అడిగేడు.

కోపం వచ్చింది దొరకి.

"వెధవా... వెళ్ళు... చెప్పిన పని చెయ్యి" అంటూ అరిచేడు.

బెదిరిపోయాడు వాడు. ఇక మాట్లాడేందుకు ధయిర్యం చాల్లేదు. తలవంచుకుని గబగబా వెళ్ళిపోయాడు.

పని పూర్తి చేసి వచ్చిన తర్వాత దొర కపిరేడు.

"పోరా... వెళ్ళిపో..."

మారుమాట్లాడకుండా ఇల్లు చేరాడు వాడు.

రోగిష్టితల్లి యధాప్రకారం కుక్కిమంచంమీద పడుకుని మూలుగుతూ కన్పించింది. తండ్రి ఇంకా కల్లుపాకనుంచి వచ్చినట్లు లేదు. కుండమూత తీసి చూస్తే అందులో ఒకరికి సరిపడే కూడు మాత్రం కన్పించింది. దాన్ని తండ్రికోసం వుంచేసి కడుపు నిండానీళ్లు తాగి చింకిబొంత నేలమీద పరుచుకుని నిద్రపోయేడు.

ఆ మర్నాడు ఉదయం గాడిద చాకిరీ కోసం 'దొర' ఇంటికి వెళ్లిన తర్వాత వరసగా ఒక పది పనులు పుట్టుకు వచ్చాయి. కుక్కినపేనులా నోరునొక్కుకుని ఆ పనులు అన్నీ చేశాడు.

"ఒరేయ్ సుబ్బిగా...ఇంకొక పని చెయ్యాలిరా.." అంది దొరసాని.

తల ఊపేడు సుబ్బిగాడు.

"పద్మప్రియ థియేటర్లో మంచి సినిమా వచ్చింది. నేను నా స్నేహితురాళ్లు మధ్యాహ్నం మ్యాటనీకి వెళ్లాలనుకుంటున్నాం. నువ్వు వెళ్ళి బాల్కనీ టిక్కట్లు అయిదు కొని తీసుకురా"అంది ఆమె.

"అలాగేనమ్మా" అన్నాడు నమ్రతగా సుబ్బిగాడు.

మహాలక్ష్మమ్మ లోపలకు వెళ్లి వంద రూపాయలు తీసుకువచ్చి ఇచ్చింది వాడికి.

ఆ డబ్బు చూడగానే మళ్లీ వాడికి తన అవసరం గుర్తువచ్చింది.

"దొరసానీ..నాకొక పాతిక రూపాయలు కావాలి.." అన్నాడు.

ఆశ్చర్యంగా చూసింది ఆమె.

"ఎందుకురా అంతడబ్బు ఏం చేసుకుంటావు?" అడిగింది.

తను డబ్బు అడగ్గానే మండిపడుతూ ఒంటికాలు మీద లేచాడు దొర. ఈమె అలా కాకుండా మృదువుగా అడుగుతోంది కనుక తప్పకుండా ఈమె డబ్బు ఇస్తుందన్న నమ్మకం కలిగింది వాడికి.

"అదీ..దీ.." అంటూ నసిగేడు.

తను ఆ సొమ్ము ఎందుకు ఖర్చుపెట్టదలుచుకున్నాడో చెప్పడం ఇష్టంలేదు వాడికి.

"ఉత్తినే ఇయ్యవద్దు.. నెలకు అయిదు రూపాయల చొప్పున నా జీతంలోంచి తీసుకోండి తల్లీ" అన్నాడు బతిమాలుతూ.

"అది తర్వాత సంగతి..నీకు వచ్చిన ఖర్చు ఏమిటి?" తలవంచుకున్నాడు వాడు.

తన అవసరం ఏమిటో వాడికి చెప్పాలని లేదు. ఎందుకంటే అ విని నలుగురూ నవ్వుతారు అని వాడినమ్మకం.

"ఏరా...చెప్పడం ఇష్టంలేదా"?

అవును, కాదుల మధ్య చిన్నగా తల ఆడించేడువాడు.

వాడు తన ఖర్చు గురించి రహస్యంగా వుంచదలుచుకోవడం ఆమెలో అనుమానం రేపింది.

వయసులో వున్న కుర్రవాడు. ఏ దురలవాట్లకో బానిస అయివుంటాడని అనుకుంది.

వాడికి డబ్బు ఇయ్యకపోవడమే వాడికి మేలు చేసిన అనుకోవడంతో వాడికి సహాయపడ దల్చుకోలేదు ఆమె.

"వెళ్లు టిక్కట్లు తీసుకురా.." అంది.

"తీసుకువచ్చిన తర్వాత ఇస్తారా?" అడిగేడు ఆశగా.

వాడిలో లేనిపోని ఆశలు కల్పించకూడదని అనుకుని తల అడ్డంగా తిప్పింది.

"లాభంలేదురా నేను ఖర్చుచేసే ప్రతిపైసా గురించి అయ్యగారికి వివరాలు ఇయ్యాలి. నేను నీకు డబ్బు ఇచ్చానంటే ఆయనకు కోపం వస్తుంది. ఆయన్నే నువ్వు తిన్నగా అడుగు.." అంది.

నీరసించిపోయాడు వాడు. అయ్యగార్ని ముందు అడిగేననీ, ఆయన మొండి చెయ్యి చూపించారనీ చెప్పడం ఇష్టంలేకపోయింది వాడికి.

"వెళ్లు..మీన మేషాలు లెక్కించకు టిక్కట్లు అయిపోతాయి. ఆ సినిమా చాలా బాగుందట."

"వెట్టిచాకిరీ చేయించుకోవడం ఎంత అమానుష చర్యో చక్కగా చూపించేడట.. నీకు అవన్నీ అర్ధంకావులే..వెళ్లు.." అంటూ తొందర చేసింది ఆమె.

అక్కడ్నించి వెంటనే కదిలేడు వాడు పద్మప్రియ థియేటర్‌కి.

ఆ రాత్రి మనసులో గట్టిగా నిర్ణయించుకుని తండ్రితో గొడవ పడ్డాడు.

"ఏంట్రా..పాతిక రూపాయలా" ఎదవ ఏసాలు..నాకాడ ఎక్కడున్నయ్యి?" అన్నాడు రంగన్న.

"నా జీతం అంతా మీరే తీసుకుంటున్నారు కదా" ధైర్యం చేసి అన్నాడు వాడు.

దాంతో ఎక్కడలేని కోపం వచ్చింది రంగన్నకి. సుబ్బిగాడి వడ్డీవంచి నాలుగు గుద్దులు గుద్దేడు గట్టిగా.


"ఏరా..నా జీతం అంటున్నావు. ఒళ్లు తిమ్మరిగా ఉన్నాదా...పెర్మం ఒలిపేత్తాను.." అన్నాడు అరుస్తూ రంగన్న.

తల్లివచ్చి మధ్యలో కల్పించుకుంది కానీ లేకుంటే చాలా గొడవ జరిగేది.

"ఎందుకు బిడ్డా..అంతసొమ్ము.." అడిగింది తల్లి.

చెప్పలేదువాడు. 'ఛీ...వెధవ బతుకు..పాతిక రూపాయలు సంపాదించుకోలేకపోతున్నాడు!

### మత్తుమందు



ఎక్కడ లేని బాధా పొడుచుకు వచ్చింది.

పాకలో ఒకమూల గొంతుక్కూర్చుని మోకాళ్ల మధ్య తలపెట్టుకుని ఏడుస్తూ వుండిపోయాడు.

తల్లి బ్రతిమాలినా కూడా ఆరాత్రి భోజనం చెయ్యలేదు.

వాడి మనసులో అశాంతి పేరుకుపోయింది.

ఆ చేతకానితనం తలుచుకుని మరింత బాధపడ్డాడు.

ఈ ప్రపంచంలో ఎన్నెన్నో వింతలు..విడ్డూరాలు..అద్భుతాలు జరిగిపోతున్నాయి.

తనమాత్రం పాతిక రూపాయలు సంపాదించుకోలేకపోతున్నాడు.

రాత్రి సరిగ్గా నిద్రపట్టలేదు వాడికి.

అమర్నాడు ఉదయం దొర ఇంటికి వెళ్లగానే పనిమనిషి రాలేదన్న కబురు తెల్సింది.

అది రాని రోజున ఇల్లు తుడవాల్సిన బాధ్యత వాడిదే. అందుకే మరొకరు చెప్పవల్సిన అవసరం లేకుండా చీపురు తీసుకుని ఆపని చెయ్యసాగాడు.

ఆఖరుగా దొరగదిలోకి వెళ్లాడు.

ఆ గది తుడుస్తూ వుండగా మంచంక్రింద బాగా చెత్తపేరుకుని కన్పించింది. పనిమనిషికి చాలా అశ్రద్ధ. పైపైన చెత్తంతా ఊడ్చి పని అయిపోయిందనిపిస్తుంది.

చీపురు పట్టుకుని మంచంక్రిందకు దూరేడు.

ఒకమూలగా ఒక పర్సు కన్పించింది వాడికి. దాన్ని చేతిలోకి తీసుకుని బయటకు వచ్చి తెరిచాడు.

అందులో చాలా డబ్బువుంది. వాడి గుండెలు వేగంగా కొట్టుకున్నాయి.

హాల్లో కూర్చుని పేపరు చదువుకుంటున్న దొర దగ్గరకు వచ్చాడు.

"దొరా" అంటూ పిలిచాడు.

"ఊ..." అన్నాడు ఆయన పేపర్లోంచి తల ఎత్తకుండా.

"మీ పర్సు..."

తలతిప్పి చూసేడు దొర. సుబ్బిగాడి చేతిలోని పర్సుచూసి ఉలిక్కిపడ్డాడు.

"ఎక్కడ దొరికింది?"

చెప్పాడు సుబ్బిగాడు.

దొర ముఖంలో ఆనందంతోపాటు ఆశ్చర్యంకూడా కనపడింది.

ఆ పర్సు అందించేడు సుబ్బిగాడు.

"నిన్నట్నుంచీ కన్పించడంలేదురా.. మూడువేలు వున్నాయి ఇందులో...ఎక్కడపోయిందా అని తెగ బాధపడిపోతున్నాను..." అన్నాడు ఆయన దాన్ని అందుకుని.

"అందులోని డబ్బు లెక్క పెట్టుకోండి.."

లెక్కపెట్టేడు. అంతావుంది.

సుబ్బిగాడి వంక సంతోషంగా చూశాడు.

"ఒరేయ్..థాంక్స్‌రా.." అన్నాడు ఆయన.

సుబ్బిగాడికి ఆ మాటలకు అర్థంతెలుసు. కానీ 'నోమెన్షన్స్' అని అనాలన్న విషయం తెలియదు.

అక్కడ్నుంచి కదిలేడు వాడు.

"ఒరేయ్..ఇలారా.."

పర్సులోంచి పాతిక రూపాయలు తీశాడు దొర.

"తీసుకో..నీ నిజాయితీ నాకు నచ్చింది. నీకు ఏదో అవసరం వచ్చిందని అన్నావుకదా.. అందుకే ఇస్తున్నాను. తీసుకో.." అన్నాడు ఆయన.

తీసుకుందుకు సంకోచించాడు సుబ్బిగాడు.

"ఇది అప్పుకాదు..నీకు బహుమతి..నా సంతోషం కొద్దీ ఇస్తున్నాను. తీసుకో..కాదనకు.. తీసుకోకపోతే నేను బాధపడతాను.." అన్నాడు దొర.

నెమ్మదిగా ఆ సొమ్ము అందుకున్నాడు వాడు.

"దండాలు దొరా..." అన్నాడు సంతోషంగా.

డబ్బులేని వాళ్లు అందరూ డబ్బు కనపడితే దొంగతనం చెయ్యడానికి వెనుకాడరన్న నమ్మకం దొరది. అందుకు వ్యతిరేకంగా ఒక నిజాయితీపరుడు ఈ రోజు ఆయన కళ్లముందు నిలబడి వుండటం ఒక కొత్త అనుభవం ఆయనకు. నిజాయితీ అన్నది కులమత బేధాలు, జాతి వివక్షత, ఆర్థికస్థితిగతులలోని తేడాలు అన్నది లేకుండా ఎక్కడయినా వుండవచ్చునన్న నిజం మొదటిసారి తెలుసుకున్నాడు ఆయన.

"ఒరేయ్...నిన్నుచూసి నేను గర్వపడుతున్నానురా..." అన్నాడు ఆయన.

సిగ్గుపడిపోయాడు సుబ్బిగాడు. మరొకసారి దొరకు నమస్కారం చేసి అక్కడ్నుంచి కదిలాడు. వాడికి చాలా సంతోషంగా వుంది. ఎందుకంటే వాడి అవసరం ఈ డబ్బుతో తీరిపోతుంది.



### తెలివి

"ఇద్దరం విడిపోతూ అన్నీ సగం సగం పంచుకుందాం. కానీ పిల్లలు ముగ్గురు. ఎలా పంచుకోవడం?" భర్త అడిగాడు.

"నిజమే. ఇంకొకరు పుట్టిందాకా ఆగి ఆ తర్వాత పంచుకొని విడిపోదాం" తెలివిగా చెప్పింది.

—జి. వెంకట్ (నిజామాబాద్)

ఆ మర్నాడు ఉదయం పదిగంటల ప్రాంతంలో అలా బయటకు వెళ్లాలని పెద్ద దొర బయలుదేరుతుంటే నలుగురు పెద్ద మనుషులు వచ్చారు.

"రండి.." అంటూ ఆహ్వానించాడు ఆయన.

"ఎక్కడికో బయలుదేరినట్లున్నారే.." అన్నాడు ఒకడు.

"ఫర్వాలేదు. అదేమంత ముఖ్యమైన పనికాదులెండి. కూర్చోండి...ఏమిటి విశేషం?" అడిగేడు దొర.

వచ్చిన వాళ్లు అందరూ కూర్చున్నారు.

వద్దని వారిస్తున్నా వినకుండా భార్యను పిల్చి కాఫీలు తీసుకు రమ్మని చెప్పాడు.


"చెప్పండి..అంతా కట్ట కట్టుకుని వచ్చారంటే ఏదో విశేషం ఉండాలే.."ఒకాయన గొంతు సవరించుకుని అన్నాడు.

"చెప్పేందుకు ఏముందండీ..చందా వసూళ్లకని బయలుదేరాం..ప్రథమంగా మీ ఇంటికే రావాలను కున్నాం కానీ కుదరలేదు. అందుకు అన్యథా భావించకుండా మీవంతు చందాగా భారీగా.."

"చందా దేనికి?" అడిగేడు దొర.

"అదేనండీ...తుఫాను బాధితుల కోసం..మొన్న వచ్చిన తుఫానుకి అన్నపూర్ణలాంటి మన ఆంధ్రదేశం తీవ్రమైన నష్టాలకు గురి అయ్యిందన్న విషయం మీకు తెలియనిదికాదు. ఎంతో ఆస్తి నష్టం, జన నష్టం కలిగింది. పంటలన్నీ పాడయ్యి రైతుల పొట్టలు కొట్టాయి. ఎన్నో ఇళ్లు జలమయం అయ్యి ఎందరో గూడు పోగొట్టుకున్నారు. ఎన్నో పశువులు చచ్చిపోయాయి. సస్యశ్యామల ప్రాంతాలు అన్నీ స్మశానంగా మారాయి. ప్రభుత్వం తనవంతు సహాయంగా ఎన్ని రాయితీలు ప్రకటించినా ఆ నష్టం పూడదు. అందుకే ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ముందుకు వ

మిగులు





అందం

"నీ బాయ్ ఫ్రెండుకు ఇంత హఠాత్తుగా పిచ్చిపట్టడానికి కారణం ఏమిటి?" అడిగింది భావన కన్యని.

"తెలీదు. కానీ.. ప్రతిరోజూ నాతో మాత్రం అంటుండేవాడు"

"ఏమని...?"

"రోజు రోజుకూ నీ అందం నన్ను పిచ్చివాణ్ణి చేస్తోందని..." చెప్పింది కన్యన.

—బి.వి.ఎస్.బాబు (తెనాలి)

చ్చి నడుంకట్టుకుని చేయూత ఇస్తున్నాయి. మన ఊరి వాళ్లందరూ కూడా కల్సి కొంత సొమ్ము పోగుచేసి బాధితులకోసం ఖర్చు చెయ్యాలని నిర్ణయించాం. అందుకే చందాలు వసూలు చేస్తున్నాం.

ఈ ఊళ్లో అందరికంటే భాగ్యవంతులు మీరు. మమ్మల్ని నిరాశపరచకుండా పెద్ద మొత్తం చందా ఇవ్వాలని కోరుతున్నాం" అన్నారు ఒకరు.

ఇంతలో కాఫీలు వచ్చాయి. తలొక కప్పు అందుకున్నారు.

"ఏమిటో...ఈ ప్రకృతి విలయతాండవాలు అసలే అంతంతగావున్న మనదేశ ఆర్థిక పరిస్థితుల మీద గొడ్డలిపెట్టులా తయారవుతున్నాయి".. అంటూ నిట్టూర్చాడు మరో పెద్దమనిషి.

దొర ఆలోచనలో పడ్డాడు. చందా ఎంత ఇవ్వాలి. ఒక వంద ఇస్తే చాలా? మిగతావాళ్లు ఎంతెంత చందాలు ఇచ్చారో ఒకసారి తెలుసుకుంటే దాన్నిబట్టి తను ఎంత ఇవ్వాలో నిర్ణయించుకోవచ్చు.

ఆ ఆలోచనరాగానే చందాల తాలూకు రిసీట్ బుక్ అడిగేడు. ఒక్కొక్క కౌంటర్ ఫాయిల్ చూడసాగేడు.

ఒకచోట చూపులు ఆగిపోయాయి.

సుబ్బరాజు...సన్ ఆఫ్ రంగన్న..పాతికరూపాయలు.

ఉలిక్కిపడ్డాడు.

"ఈ సుబ్బరాజు.." అంటూ మధ్యలో ఆగిపోయేడు.

"అదేనండీ...మీ ఇంట్లో పనిచేస్తాడు కదా..సుబ్బిగాడు..వాడే.."

దొర వెంటనే మాట్లాడలేక పోయాడు. ఏదో ఆలోచిస్తూ ఉండిపోయాడు.

"వాడే స్వయంగా వచ్చి ఆ సొమ్ము ఇచ్చాడు.." అన్నాడు ఒకడు.

ఒళ్లు జలదరించింది. ఒక నిముషం సేపు మెదడు మొద్దు బారింది. ఆ పెద్ద మనుషులు చెప్తున్న నిజం జీర్ణం చేసుకుందుకు కాస్త సమయం పట్టింది. ఆశ్చర్యంతో కనుబొమ్మలు ముడిపడ్డాయి.

"ఏమిటిసార్..ఏం ఆలోచిస్తున్నారు?"

తల అడ్డంగా తిప్పేడు దొర.

"సుబ్బిగాడి గురించేనా?....నైస్‌బోయ్..వాడిలో ఇంత మానవత్వం వుంటుందని మాలో ఎవ్వరూ కూడా అనుకోలేదు. పది సంవత్సరాల క్రితం వచ్చిన తుఫానులో వాడి చెల్లెలు వాడి కళ్లముందే చచ్చిపోయిందట నీటి ప్రవాహంలో పడి. అందుకే తుఫాను పేరు చెప్తే ఈ రోజుకూడా వాడి మనసులో ముల్లుగుచ్చుకుంటుందట. నాలాగ ఎందరో తమ తమ చెల్లాయిల్నీ, తమ్ముళ్లనీ, తల్లినీ, తండ్రినీ పోగొట్టుకున్నారో..అలాంటివాళ్ల కష్టంలో నేనూ పాలు పంచుకుంటాను. అందుకే ఈ పాతిక రూపాయలూ.. అంటూ సొమ్ము ఇచ్చేడు. అలా అంటున్నపుడు వాడి కళ్లలోనీళ్లు తిరిగాయి. మేం అందరం చలించిపోయాం అంటే నమ్మండి.." అంటూ మరొక పెద్ద మనిషి వివరించాడు.

దొరకళ్లు ఆశ్చర్యంతో విప్పారాయి. సుబ్బరాజు ఉరఫ్ సుబ్బిగాడు తనను పాతిక రూపాయలు అడగటం తను కసిరి కొట్టడం గుర్తు వచ్చింది. వాడు ఏదో అవసరం వుందని అన్నాడు ఆ అవసరం ఇదే అన్నమాట!

సుబ్బిగాడు పాతికరూపాయల చందా ఇస్తే తను వంద ఇవ్వడమా? ఏం మర్యాద?!

"వెయ్యినూట పదహార్లు ఇస్తాను. సరేనా?" అ

వచ్చిన వాళ్లు అందరూ హర్షం వెలిబుచ్చారు.

పర్సులోంచి సొమ్ముతీసి ఇచ్చేడు.

వచ్చిన పెద్ద మనుషులు అందరూ నమస్కారం చేసి శెలవు తీసుకున్నారు. సోఫాలో వె జార్లపడి ఆలోచించసాగేడు దొర.

సుబ్బరాజు ఎంత గొప్పవాడు! కులం ఆర్థికంగానూ తనకంటే ఎంతో తక్కువ స్థాయిలో ఈ రోజు తన మనసులో ఒక గొప్ప వెలుగు సృష్టిం బీద వాళ్లలో నిజాయితీ వుండదని తన అ అభిప్రాయం తప్పని రుజువు చేశాడు.

ఆపదలో వున్న వాళ్లను ఆదుకోవాలన్న భావన త కలగడానికి పరోక్షంగా కారణం వాడే.

స్వార్థపరుడి మనసులో నిండుగా పేరుకుపోయివుంటుంది.

పరోపకారి హృదయంలో వెలుగు ప్రకాశిస్తూ వుం ది. ఆ వెలుగు మరొక మనసులోని చీకటిని పార ద్రో అంతకంటే ఏంకావాలి?

"గ్రేట్..యువార్ రియల్లీ గ్రేట్ సుబ్బరా అనుకున్నాడు ఆయన..

"అయ్యగారూ..కొంచెం తప్పుకుంటారా..సోఫా కి తుడవాలి.." అన్న సుబ్బిగాడి మాటలకు ఉలిక్కి చూశాడు ఆయన.

ఎదురుగా చీపురు పట్టు సుబ్బిగాడు..అదే...సుబ్బరాజుగాడు..

సుబ్బిగాడి ముఖంలోకి సంతోషంగా చూశాడు దొ వాడి ముఖంలో ఏ భావమూ లేదు.


"అయ్యా కొంచెం తప్పుకుంటారా.." మ అన్నాడు వాడు.

సుబ్బిగాడి చేతిలోంచి చీపురు లాక్కుని నేలపై విసిరాడు దొర. వాడిని దగ్గరకు లాక్కు కౌగలించుకున్నాడు ఆయన.

ఊహించని ఈ చర్యకు ఉక్కిరిబిక్కిరి అయ్యా సుబ్బిగాడు.

ఏదో పనిమీద అక్కడకు వచ్చిన మహాలక్ష్మి ఆశ్చర్యంగా భర్తవైపు చూస్తూ బొమ్మ నిలబడిపోయింది.

ఆపద




డాక్టర్

